The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

# గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

| | | |
|---|---|---|
| సం॥ చందా రూ ౭-౦-౦<br>అర్థ ,, ,, ౩-౧౨-౦<br>విడి ప్రతిక ౦-౧-౪ | హైదరాబాదు, (దక్కన్.)<br>GOLCONDA PATRIKA<br>HYDERABAD, (Dn.) | ఒకవారము తరువాత ప్రాతపత్రికకోరినట్లైన వెలకు పరిమితి లేదు. |

సంపుటము ౭ } శా. శ. ౧౮౫౪ ఆంగీరసనామ సం॥ కార్తీక బ॥ ౬ శనివారము 19-11-32 { సంచిక ౫౪

## ఈ అవివేకపుగు అస్పృశ్యతా వాదము హిందూ సంఘమును నశింప జేయుచున్నది

— —

పాట్నా, నవంబరు ౬:—

ఈరోజున బీహారు రాజ్యమందలి యస్పృశ్యతను నిర్మూలించుటకు పాట్నాలో ఒక మహాసభ జరిగినది. దాని కధ్యక్షులైనట్టి రాజా, రాధికారమణ ప్రసాదు సింహాదు. యమ్. ఏ. హిందీలో అద్భుతమగు ఒక ఉపన్యాసము నిచ్చిరి. వారి యుపన్యాసము అస్పృశ్యతను నిర్మూలింపవలయునని పట్టుదలగా సమర్థించెను. హిందూ సంఘమునకు ఆవశ్యకములును, ఉపయోగకరములు నగు వారిని హిందూ సంఘము అస్పృశ్యులనగా భావించినదని వాదించుట హిందూ సంఘము యొక్క ఆర్థికము ఆచారభాగములకు సూత్రములను వెక్కిరించుట యగునని వారు నిరూపించిరి.

ఒకవైపు స్వరాజ్యమును సంపాదించుటకై అనగా జన్మహక్కును సంపాదించుటకై, ఘనతర ప్రయత్నములను చేయుచుండి, ఇంకొకదిక్కున సవర్ణహిందువులు అనాగరికులనియు, నీచులనియు, అస్పృశ్యులనియు, యనబడువారికి, హిందూసంఘమునందు భాగస్వాములైనను, ఆ స్వహక్కును యిచ్చుటకు సంకోచింపుచున్నారు. దీనియందుగల వైపరీత్యమును రాజాగారు ప్రాముఖ్యముగా సూచించిరి.

### మన స్వార్థపరత

ఈ హక్కులను బహుకాలమునుండి నిరాకరించుచున్నందువలన అస్పృశ్యులు దానికలవడి తమహక్కుల గ్రహించుటకుకూడ అసమర్థులైనారు. హిందువులుగా నుండినను హిందువుల సంఘమునకు ఎంతో ఉపయోగకరులుగను సహాయులుగను నుండినను, వీరిని హిందువుల నాగరికత యనబడు దానినుండి బహిష్కరించి విద్యాలాభహీనులనుగ జేయుచున్నారు. అనేక శతాబ్దములనుండి వారనుభవించుచున్న యీ బహిష్కారము వారిని నీచదశకు దెచ్చి తాము మానవులమనియు, సవర్ణ హిందువులవలెనే హక్కులన్నింటికి తాము కూడ అధికారులమనియు, తెలిసికొనలేని వారిని గావించినది.

వారిప్పుడింత నీచ దశకు వచ్చుటకు మన స్వార్థపరత యొక్క అంత ఉచ్చత్వమే కారణము. ఆ అస్పృశ్యులు యీనాడు వారిని ఉద్ధరించుటకును సంఘమునందు వారికర్హమగు స్థానమును కల్పించుటకును చేయు ప్రయత్నములకు ఆశ్చర్యము నొందుచున్నారు. ఇప్పుడు హిందూశాస్త్రముడిగు నోకమహాపురుషుడు వారికనేక శతాబ్దములనుండి కలిగిన యన్యాయమును తొలగించి న్యాయము కలుగునట్లు చేయుటకు

ప్రాయోపవేశ మవలంబించిన విషయము వారికి అర్థమైనదో లేదో యని ఎవరుగాని ఆశ్చర్యపడుదురు. ఈ దేశమందలి ధనము నందును, మతమునందును, విద్యయందును వారికి స్వాయమగుసావము నిజముగా దొరకువాయని వారికే యూళ్ళర్యము కలుగుచున్నది.

### బ్రాహ్మణులకు ప్రార్థన

తర్వాత అధ్యక్షుడు బ్రాహ్మణులకు ఒకమనవి చేసెను. ప్రపంచమునందేమిజరుగుచున్నదో మీకు తెలియునాయని యడిగెను. ఏ ప్రక్క జూచినను మార్పేకనబడుచున్నది. ప్రాతవస్తువులు పోవుచున్నవి. చెప్పపాటు కాలములోనే టర్కీ వారు తమమతమును నాగరికతను మార్చుకొనిరి. అన్నిదిక్కులను మార్పు కనబడుచునే యున్నది. ఈ మార్పు ప్రకృతి సిద్ధమైనది. ప్రపంచము నందంతయు అట్టి గొప్పమార్పులు గలుగుచుండె. యీ దేశమందు యథాపూర్వ ముండుట యసాధ్యము. ఈ మహాప్రవాహము నడ్డగించి యుపయోగము లేదు. అడ్డగించినచో, కట్టలు త్రెంపుకొని ప్రళయము గావించుట నిశ్చయము.

బ్రాహ్మణులును అస్పృశ్యులును, ఒకదేసంఘమునకు చేరినవారు. విద్యాహీనులనియు శౌచహీనులనియు వారిని అస్పృశ్యులుగ నుంచుట హేతుశాస్త్ర విరుద్ధము. వారికిని తమకున్నటువంటి సౌకర్యములను కల్పించినచో అచిరకాలముననే వారు సవర్ణహిందువులంత శుచులును, విద్యావంతులును, నాగరికులును కాగలరు.

ఈ ప్రపంచమున జనులు అస్పృశ్యులై పుట్టలేదు. వారు పుట్టినవారిని సవర్ణహిందువులు చెప్పిపెట్టినవే. వారి నీచస్థితి సవర్ణహిందువులకు పోగొట్టుకొనరాని కళంకము. తమస్థితికి యీ యస్పృశ్యులు తమ గ్రహచారమునే నిందింపవలయునట పరికాము.

### ఏమి సమంజసము!

బ్రాహ్మణులు యీ యస్పృశ్యులను తమ పిల్లలతో బాటు చదువుకొననీయక వారిని విద్యాహీనులనుటయు, నాగరికతవలని లాభములను వారికి నిరాకరించి, పట్టణదిచాలక కొట్టివెట్టి, వారిని నాగరికత లేనివారనియు, వున్నులనియు, అంటరానివారనియు, పలుకుటయు ఏమిసమంజసముగా నైనమన్నది. పాఠశాలలు సవర్ణహిందువులవే దేవాలయములు సవర్ణహిందువులవే. బావులును సవర్ణహిందువులవే — ప్రతి సవర్ణహిందువుకే, అస్పృశ్యులకు సవర్ణహిందువులు దయదలచి యిచ్చిన తప్ప యేమియులేదు.

### ఏమి క్రూరము!

భగవంతుడు కొందరిని అస్పృశ్యులుగను, మరికొందరిని స్పృశ్యులుగను, కొందరిని నీచులుగను, కొందరిని ఉచ్చులుగను సృజింపలేదు. ఈ భేదములన్నియు మనము సృజించినవే. దేవాలయములోని భగవంతుని పాదములనెత్తుటకు ఎవరైనను అస్పృశ్యులను నిరాకరింప వచ్చును. గాని అసర్వశక్తిమయుని ముందర అటువంటి అన్యాయముండదు. ఆయనకు అందరును సమలే. ఒకనిశుద్ధ్యశుద్ధులు వాడు చేయు పనులనుబట్టి యుండునని తలచుటతప్ప మనయింటిని శుభ్రముగా నుంచుటకు సహాయమగు ఊడ్చువాడు అశుద్ధుడుగా కనబడవచ్చును. ఆయినను ప్రతిదినము గంగలోమునిగి పూసట అంచమైన తిలకము దాల్చియు. జీవితమును అసత్యపాపములతో గడుపువానికంటె అతని జీవితమే పవిత్రము.

### ప్రజాధికార దినములు

ఇంకను మేల్కొనక పరిస్థితుల నిజమును తెలిసికొనక, ప్రజాధికార దినము లివియని గ్రహింపనివాడు, తనకే వచించుకొనుచున్నాడు. వారు యింక ఎంతమాత్రమైనను అస్పృశ్యులుగా నుండజాలరు. వారికి శాసనసభలలో స్థానములు లభించినవి. వారికి నియోజకాధికారము ప్రసాదింపబడినది. ఎవరైనను ఓట్లకొరకు వారినడుగు యాచకులుగ పోవలసియుండును. ఓట్లనగ బలాత్కరించి తీసికొను వస్తువులుగావు బాడుగకుకొని కొన్న. స్వాతంత్ర్యతమలయందు వారికి యితరులతో పాటు సమత్వము లభించినది.

వారిని సంఘములో సమస్థానమునం దెంతకాలమందగలము ఈ రోజు ఎవరైనను సందరింజవేసి వారి సోదరించి సహోదరులను గరిగె కాగలిగుమన్నచో. అతడు రక్షించలేక యుప్పుకొనవలసిన దానిని యీ దినము మర్యాదగా ఒప్పుకొను చున్నాడేగాని మరేమియుకాదు.

ఇది వారియెడల ప్రేమచూపినటులగును. అస్పృశ్యులు కూడ దానిని త్వరలో గ్రహించి, సవర్ణ హిందువుల నాయకత్వమున పురోభివృద్ధికి యత్నింపగలరు. ఇంకొక విషయము గలదు. దానిని మీరెవ్వరైనను ఆలోచించినారా? నిర్మూలించుట కసాధ్యముగా నగపడు యీవర్ణభేదముల ఫలితమేమి? వేలకొలది యస్పృశ్యులు హిందూసంఘమును వదలి అటువంటి భేదములులేని యితర మతములను స్వీకరించి స్పృశ్యులగుచున్నారా లేదా? ఈదేశమందు మనవొక్కరిదేకాదు. మతము. వారు మనలోనుండి చీలకూడదనుచో మనమతమును సంఘమును అస్పృశ్యు లుండగలిగినంత విశాలముగా చేయవలెను. మనము దీనికి నిరాకరించినచో వారినిగ్రహించి మనము నిరాకరించిన లాభములను వారికిచ్చుటకు యితరమతములు సిద్ధముగా నున్నవి.

హిందువులు కానివారిలో గూడ చాకలివాండ్రు, చిమ్మెవాండ్లు, చెప్పులుకుట్టేవారు, పురోహితులు కలరు. అయితే వారికి తగినపనివారు చేయుచుండుటవలన వారికి సంఘమందు ఎటువంటి తక్కువదినము న్నలేదు. వారందరు ఒకటే పాఠశాలయందు చదువుటయు, ఒకటే ప్రార్థనాలయమందు పూజ సల్పుటయు, ఒకటేపంక్తియందు భుజించుటయు గలదు.

ఇట్టిసందర్భమున అంటరానివాడుగా ఎంచబడువాడు తనస్థితినుండి తప్పించుకొనుటకు హిందూ మతమును వదలి హిందూ సంఘము నుండి పారిపోవుటయందేమి యాశ్చర్యమున్నది?

వర్ణవిభేదము

ఇప్పటి వర్ణాశ్రమధర్మ పద్ధతియందు కాఠిన్యము తగ్గినది. వర్ణాశ్రమ ధర్మముల ప్రకారము కఠినముగా నడచుకొను బ్రాహ్మణులు వేదములను చదువుకొని వాటిని బోధించుట యుండే కాలము గడుపుమాపవలెను, అటువంటిది వారిప్పుడు వంటవాండ్లుగను, సిపాయీలుగను, మరియితరులుగను పని చేయుచున్నారు.

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులు వర్ణాశ్రమ ధర్మ విరుద్ధముగ తమకిష్టమగు వృత్తి నవలంబించుటను ఒప్పుకొను సంఘము వీధులనూడ్చువాడు ఊడ్చుటతప్ప మరియేపని చేయకూడదని చెప్పుచు, వారిబుద్ధిని శీలమును విద్యచే వికసింపజేసికొని యితరమునైన గౌరవ జీవనోపాయములను ఆశ్రయించుటకు తగిన యవకాశముల నీయకుండుట ఉపపన్నము కాదు,

సమూలమైన మార్పు అక్కరలేదు

ఇందుకు యిప్పటి పరిస్థితులను వెంటనే పరివర్తనము చేయ నక్కరలేదు. ఇప్పుడు అస్పృశ్యులుగ నున్నవారందరు దేవాలయములలోనికి పోయి దేవుని దర్శించుటకు మారుగా పూజారులు కావలెననిగాని సవర్ణహిందువులు అవర్ణ హిందువులతో సపంక్తి భోజనమును, వివాహాది సంబంధములను చేయవలెననిగాని నేజెప్పుటలేదు. నాయభిప్రాయమది కానేకాదు. ఒకరుచేయు పనిని సంఘము నీచమని తలచినంతమాత్రాన వానిని నీచముగా చూచుట తగదు, కర్మయే శ్రేష్ఠమైనదని అందరును తెలిసికొనవలెను. అస్పృశ్యులకు బావులలో నీరు చేదుకొనుటకును, దేవాలయములలో దర్శనము చేసికొనుటకును, విద్య నేర్చుకొని క్రమముగా వృద్ధిపొందుటకును తగినమార్గములను కల్పింపవలెను.

ఈలోపల అస్పృశ్యులుకూడ తమ్మదాము సంస్కరించుకొనవలయును. వారికి విద్యకొరకును, సాంఘికార్థికాభివృద్ధికొరకును అవకాశములు కల్పింపబడుచున్నపుడు వారు వాటిని ఉపయోగించుకొనవలెను. వారిప్పుడు తీసికొని రాబడుచున్న దళవాడు శాశ్వతముగా ననుభవింపవలయునన్న అదే మార్గము. ఇది సరియైనకాలము. వారిసమస్య యిప్పుడు ప్రధమస్థానము నాక్రమించుకొనియున్నది. ఇప్పుడు వర్ణ హిందువులతో కల్గినమార్పు నవకాశముగొని వారును తమ ప్రయత్నములను చేయుదురేని ఎంతో సాధించినవారగుదురు.

మనము మించిపోవకు వచ్చుటకు యీ అస్పృశ్యతా నివారణము మొదటిమెట్టు మాత్రమే. ఇంకను యెన్నియో అడ్డములున్నవి. వాటినిగూడ తీసివేయవలెను; సాంఘిక విభేదములు నశించినగాని జాతీయ భావము వృద్ధికాజాలదు. జాతీయతను మించిన అంతర్జాతీయత వచ్చుటకు ముందు జాతీయత పోవలెను. వ్యక్తికన్న హెచ్చు సంఘము; సంఘముకన్న హెచ్చుదేశము, దేశముకన్న హెచ్చుమానవుడు, మనుష్యునికి మనుష్యునకి దూరము నేర్పరచుటకు జాతీయత కారణము. జాతీయతవల్లనే జాతిద్వేష ముద్భవించి రాజ్యములు ఆయుధవిసర్జన సమస్యను తీర్మానించుటకు సాధ్యముకాకున్నది. అన్నిటికన్నను మించిన పురుషార్థము మనుష్యప్రేమయే యనిచెప్పి ఉపన్యాసకులు తమ యుపన్యాసమును ముగించిరి:

అస్పృశ్యతా నివారణము

వార్ధాకు చేరువనున్న పొలమంతను గ్రామమునందు ౨౧ దేవాలయములు ౭౦ నూతులు హరిజనులకు తెరువబడెను.

బొంబాయి రాష్ట్రపు అస్పృశ్యతా నివారణ మండలికి చేరినమరొక సంఘము నవంబరు ౧౧ వ తేదినాడు స్థాపింపబడెను,

గుంటూరు జిల్లా మహిళాసభ

గుంటూరుజిల్లా ౯వ మహిళాసభ శ్రీమతి నావిలి కొలనుపద్మనసమ్మ గారి యధ్యక్షతత్వము క్రింద జరిగెను. అందరును అచట ఆమోదించిన తీర్మానములు తాలూకా మహిళాసభలో జేయబడిన తీర్మానముల విషయములుగాక యీ క్రిందివిశేషములను నిర్ణయించుచున్నవి.

ప్రతి గ్రామమున నిర్బంధోచిత ప్రారంభవిద్య నేర్పుటకు బాలబాలికలకు ఒకే పాఠశాల యందే స్త్రీ ఉపాధ్యాయిన్ను లుండవలెను. ఆంధ్ర దేశమందు స్త్రీలకు ప్రత్యేక కళాశాల లుండవలెను. విద్యాప్రబోధము మాతృభాష యందే యుండవలెను. హిందీ ఇంగ్లీషుకూడా నేర్పబడవలెను. విద్యావిధానము దేశభక్తి, నీతి, జీవనోపాయము వీటికనుకూలముగా నుండవలెను. శారదా చట్టము నతిక్రమించిన వారిపై కేసులు పెట్టుటకు సంఘము లేర్పడవలెను.

కృష్ణాజిల్లా మహిళాసభ

కృష్ణాజిల్లా మహిళా సభ మచిలీ పట్టణమందు శ్రీమతి ఆదిపూడి వసుందరాదేవి గారి యధ్యక్షతత్వము క్రింద జరిగెను. ఆమోదింపబడిన తీర్మానములలో యీ క్రిందివి ముఖ్యములు. ప్రతి గ్రామము నందును ౧౨ ఏండ్ల వయస్సు వరకు బాలబాలికలకు స్త్రీ యుపాధ్యాయినులే విద్యను నేర్పింపవలెను. ఆంధ్రదేశమందు స్త్రీలకు ఒక ప్రత్యేక కళాశాలయుండవలయును. బోధ మాతృభాషయందే యుండవలెను. హిందీ ఇంగ్లీషు కూడా నేర్పవలెను. విద్య దేశభక్తిని నీతిని, జీవనోపాధిని తెలుపవలెను. వృత్తివలన అవకాశములేక విద్యలేనివారికి అవకాశములు కల్పింపవలెను. బాల బాలికలనంపియు ధనసహాయముచేసియు జాతీయ సంస్థలకు దోడ్పడవలెను.

శారదా చట్టము నతిక్రమించిన వారిపై కేసులు పెట్టుటకు సంఘము లేర్పడవలెను.

ఘోషాపద్ధతిని తొలగించవలెను. అస్పృశ్యత నిర్మూలింప వలయును. బాలవితంతువుల వివాహములను వారికోరికల ననుసరించి తల్లిదండ్రులువారియిండ్లయందే జరుపవలెను. శిశు శరణాలయములను ఎక్కువగా స్థాపించి వాటికందరు సహాయపడవలెను. కన్యా వరశుల్కములను ఖండింపవలయును. మధ్యపాన నిషేధార్థ మేర్పరచిన సంఘము తీవ్రశ్రద్ధతో పనిచేయుటకు ప్రార్థించనైనది. హరవిలాస శారదాగారి వితంతువుల వారసత్వపు హక్కు బిల్లు" నకు భారత శాసన సభవారా మోదము తెల్పవలెను.

ఆరవ ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభ

ఆరవ ఆంధ్రమహిళామహాసభ నవంబరు ౧౩ వ తేదీన జరిగెను. శ్రీమతి ఆచంట లక్ష్మీదేవి అధ్యక్షస్థానము నలంకరించెను. ఈ దిగువ తీర్మానము లామోదింప బడెను.

దేశమందంతటను అచిరముననే బాలబాలికలకు కలిసి నిర్బంధ ప్రాధమిక విద్య స్త్రీ యుపాధ్యాయినులచే నేర్పబడవలెను.

ఆంధ్రదేశమునందు స్త్రీల కళాశాలయొకటి ఆంధ్ర విశ్వ విద్యాలయమువారు స్థాపింపవలెను. బోధన మాతృభాషయం దుండవలెను. ఆంగ్లము రెండవ భాషగా నుండవలెను. హిందీకూడ నేర్పవలెను.

చిన్నతనమందే విద్య విరమించినవారికిని జీవనోపాధి లేనివారికిని పరిశ్రమలను బోధించు పాఠశాలలుండవలెను.

వైద్యవిద్య నభ్యసించుటకు స్త్రీలకు ప్రోత్సాహము నిచ్చుటకుల నివా ఖసట్టణ వైద్యశాలలో స్త్రీలకు ప్రత్యేక వసతి గృహములను విరివిగా వేతనములను ఆంధ్రవిశ్వకళా పరిషత్తు వారొసగవలెను. ప్రజలు దేశీయ వస్తువులనే కొనవలెను.

గృహనిర్వాహకత్వమున శిక్షణ చేయుటకై స్త్రీలకొరకు ప్రత్యేకముగా ఢిల్లీ నగరమున అఖిలభారత మహిళా మండలివారు ఒక కళాశాలను స్థాపించుట ప్రశంసనీయము.

పాఠశాలా భవనములు పరిశుభ్రముగాను వెలుతురు గాలి ధారాళముగా ప్రవేశించుట కనుకూలముగాను నుండవలెను.

అస్పృశ్యతా నివారణము

మధ్యరాష్ట్రములలో అస్పృశ్యతా నివారణను గూర్చి ప్రచారమును సల్పుటకై ఒకసంఘ మేర్పాటు చేయబడినది.

తిరువాన్కూరు రాష్ట్రమునందు సంస్థానమువారు అస్పృశ్యతా నిర్మూలనము విషయమున ప్రజాభిప్రాయమును దెలిసికొనుటకై ఒక సంఘమును నియమించిరి.

అహమ్మదాబాదు మునిసిపాలిటీవారు హరిజనుల బిడ్డలకు యితరుల బిడ్డలతోపాటు సౌకర్యముల నేర్పరుచుటకు తీర్మానించిరి.

కృష్ణా మండలమునకు అస్పృశ్యతా నివారణ సంఘము నొకదానిని ఏర్పాటు చేయుచున్నారు.

తిరునెల్వేలిలో హరిజనులతో కలిసి అగ్రకులములు విందారగించిరి. ౪౦౦ మందికి అగ్రబ్రాహ్మణులు వడ్డించిరి.

అలహాబాదు సఖ్యమహాసభ

సింధువిషయమున ఒడంబడిక కుదురుట

నియోజక వర్గముల విషయమున ఒడంబడిక కుదురుట

అలహాబాదు సఖ్యమహాసభవారు సింధును ప్రత్యేక రాష్ట్రముగా చేయువిషయమును గూర్చి ఆలోచించుటకు ఏర్పరచిన కమిటీయందు హిందూ మహమ్మదీయులకు ఒడంబడిక కుదిరినది. ఇతర రాష్ట్రములతో పాటు సింధునకుకూడ స్వాతంత్ర్యము వచ్చుటకును, సింధు మంత్రులలో ఒకహిందువు ఉండుటకును, మంత్రులందరును కలిసి శాసనసభకు జవాబుదారిగా నుండుటకును, పల్లెలలోను పట్టణములలోను హిందూ మహమ్మదీయులకు సమానముగు నియోజకాధికారము నుండుటకును, హిందువులకు ౧౦౦ వ కి ౩౨ వంతుల స్థానములను శాసన సభయందు ప్రత్యేకముగా నుంచుటకును, సంయుక్త నియోజక స్థానముల పద్ధతి ననలంబించుటకును, ౧౦ ఏండ్లు జరిగినతరువాత ప్రత్యేక స్థానములు నుండవలెనా యను విషయమును హిందువులుగాని, సింధుజనులుగాని నిర్ణయించుటకును సర్కారు ఉద్యోగములయందు కొన్నింటిని ఆయా సంఘములవారి

కొరతల దీర్చుటకును ఏర్పాటు చేయుటకును, సింధుకు ప్రత్యేకమగు నొక కోర్టు నేర్పాటు గావించుకొనుటకును, న్యాయ విచారణాధి కారముల్ను, రాజ్యతంత్ర నిర్వహణాధి కారముల్ను భిన్నములుగానుంచుటకును, హిందూ మహమ్మదీయులు సమ్మతించిరి. సింధురాష్ట్రమును ప్రత్యేకించిన యెడల రాష్ట్రాదాయ లోపమును సవరించుటెట్లను ప్రశ్నను ఒక కమిటీ ప్రత్యేకముగా విచారించవలెను. హిందూ మహమ్మదీయులకు ఇతర విషయము లన్నింటి యందు కుదిరిన ఒడంబడిక అమలులోనికి రానిచో సింధు విషయమందలి ఒడంబడికకూడ అమలులోనికిరాదు.

సంయుక్త నియోజక వర్గముల విషయమున హిందూమహమ్మదీయులు ఒప్పుకొనిన విషయములివి: మొదట తనశాఖవారు యిచ్చిన వోట్లలో ౧౦౦ కి ౩౦ ఓట్లను సంపాదించి తరువాత తనవారును యితరులును అందరును కలిసి యిచ్చిన వోట్లలో ఎక్కువవాటిని సంపాదించినవారు శాసనసభల కెన్నుకొనబడిన వారగుదురు. అట్లు ౧౦౦ కి ౩౦ ఓట్లను ఎవరుగాని సంపాదించకపోయిన పక్షమున, తనవారిచ్చిన ఓట్లలో ఎక్కువ వోట్లను సంపాదించిన యిరువురిలో ఎవరికి మొత్తముమీద తనవారును యితరులును కలిసి యిచ్చినవోట్లలో ఎక్కువవోట్లు వచ్చునో వారు ఎన్నుకొనబడిన వారగుదురు. ౧౦ యేండ్లు జరిగిన తరువాత యీ పద్ధతి దానంతట అదే నిలచిపోవును. కేంద్రశాసన సభయందు మొత్తము స్థానములలో ౧౦౦ కి ౩౨ మహమ్మదీయులకు ప్రత్యేకించ బడును. ఏ రాష్ట్రమందైనను యిష్టముగల సంఘమువారు ఉమ్మడి సంయుక్త నియోజకవర్గముల్ను అవలంబింప వచ్చును.

కేంద్రశాసనసభయందు సిక్కులకుండవలసిన స్థానముల విషయమునుకూడ అంగీకారము కుదిరినటుల దెలియుచున్నది. కావున కమిటీలసభలు అక్కరైనవి. సర్వ్యమతసభ పూర్తిగా కూడుటకు చేయవలసిన యేర్పాట్లను గూర్చి విచారించుచున్నారు.

## స్వరాజ్యాందోళన పరిస్థితులు

నవంబరు ౧౧ వ తేదివాడు విరుదునగరు స్వదబజారునందు కాంగ్రెసు బులెటినులను పంచిపెట్టుచుండగా చెల్లయ్యపిళ్లగారిని కాంగ్రెసువారు ఆరెస్టుచేసిరి. త్రాగుడు దుకాణమువద్ద పికెటింగు చేయుచుండు యిద్దరిని చెదరగొట్టిరి. విదేశవస్త్రముల దుకాణమువద్ద పికెటింగుచేసిన తిర్వాతేలం దరు వాలంటీర్లు యూరేగింపు చేయుచుండగా చెదరగొట్టబడిరి. విప్లవాందోళన సందర్భమున ఆరెస్టుచేయబడినది. కమేంద్రము ఖర్జీని మేజిస్ట్రేటుగారు నవంబరు ౧౪ వ తేదివరకు పోలీసు రిమాండు నందుంచుమన్లు తీర్పుగావించిరి. ఆనేకారణమున ఆరెస్టు గావించబడిన మరియొకరిని పోలీసుకాపలాతో కోమిల్లాకు తీసికొని పోవునట్లుత్తరు వయ్యెను. నాశిక రోడ్డుజైలునందు జైలను కొట్టిన దెబ్బలమూలమునన్ను హాతిప్పియున్న అమ్మతలాలు మొరార్జీగారిని నాసిక మేజిస్ట్రేటుగారు చికిత్సకై విడుదలజేయించిరి. ఇద్దరు జైల్లు నేరమునకై పస్మెండు చేయబడిరి. క్రిమినలు లాసవరణ చట్టముక్రిందవిధ్యలకు జైలులో యిద్దరు శాసనసభ్యులగు న్యాయవాదుల కెజుచేయబడిరి. మాల్యానగరునందు పికెటింగు చేసినందుకు ప్రత్యేకపు ఆర్డినెన్సుక్రింద శ్రీమాన్ ఆసుపద ఘోషుగారు ఆరెస్టు చేయబడిరి. ఇదేనేరమునకు మరియొక స. వి దీవానంగలును నందుంచిరి. ఏలూరునందు కాంగ్రెసు బహిష్కరణ వాక్యములను వ్రాయుచున్నందుకు ఆరెస్టుచేయబడిన ముగ్వురిపై క్రిమినలులా సవరణ చట్టముక్రింద పోలీసువారు కేసుపెట్టిరి. కాంగ్రెసు బులెటినులను విక్రయించినందులకు ఒకయువకునికి ౬ నెలలు కఠినశిక్షయు ౫౦ రూపాయలు జుర్మానా విధించిరి.

కాంగ్రెసు అక్రమసంఘముగ ప్రకటింపబడనందున కాంగ్రెసు వాలంటీర్లగా జేరమని చెప్పుట నేరముకాదని పంజాబు హైకోర్టువారు తీర్పుచెప్పి క్రింది కోర్టులో శిక్షపొందిన ముగ్గురిని విడిపించిరి.

ఆజ్మీరునందు రాజకీయ ఖైదీలకు నాయకులని ఏడుగురిని నాగపూరుకు మార్చిరి. జైలుయిన్స్పెక్టరు జనరలుగారు అజ్మీరునందుంచుటచే అల్లరి కలుగునని యిటుల గావించిరని తెలియుచున్నది.

నవంబరు ౧౦ వ తేదివాడు, విరుదునగరునందు త్రాగుడు దుకాణమును పికెటింగుచేసి యూరేగింపు జరిపి విదేశ వస్త్ర దుకాణములవద్ద పికెటింగు చేయించుచు కొందరిని పోలీసువారు చెదరగొట్టిరి. అటుపుకొడై నూలుకార్పల ముఖ్య కేంద్రమునందు జీవేశ్వరి మధుర వ్యాసేశ్వరుడు అలారం గొలుసులాగి ఆపినయిద్దరిని రైల్వే పోలీసువారు అరెస్టుచేసిరి. కల్యాణమంటపముమీద దాడిజరిగిన రెండవవారు కౌన్సిలు కార్యదర్శికి, పేచిముత్తు నాయుడుకు శివకాశి మేజిస్ట్రేటు క్రిమినలులాసవరణ చట్టముక్రింద ౩ నెలలు కఠినశిక్షను విధించిరి. డక్కాలో ఆర్డినెన్సుక్రింద ఫణీంద్ర కుమారగోస్వామి అను నతడు అరెస్టుచేయబడెను. బొంబాయిలో ధాన్యపు వర్తక సంఘాధ్యక్షులగు లక్ష్మణజీ సావుగారు ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడిరి; బొంబాయిలోనే అక్రమ సంఘములని ప్రకటింపబడిన సంఘములకుచేరి పికెటింగుచేసిన ౫ గురు కాంగ్రెసు వాలంటీర్లకు ౬ నెలలు శిక్షను ౫౦ రూపాయలు జరిమానా విధింపబడెను. గాంధిదినోత్సవ సందర్భమున బొంబాయిలో యూరేగింపు జరిపిన ౧౦ మంది కాంగ్రెసు వాలంటీర్లు అరెస్టు చేయబడిరి. లేనాడు తాలూకా రాజకీయ కాన్ఫరెన్సు సందర్భమున అరెస్టుచేయబడిన ౫మంది కాంగ్రెసువాదులు విడుదల చేయబడిరి.

### నవంబరు ౧౫ వ తేదినాడు భాగేసుహాలులో

సివిలు కోర్టుఎదుట కాంగ్రెసుపోస్టు కార్డులనమ్మినందున ముగ్గురు అరెస్టుచేయబడిరి. ధుంపుగ్రామ కాంగ్రెసు కార్యదర్శికి ఒరబూర భాయిగారికి ప్రత్యేకపోలీసు శిక్షవిధింపబడెను.

నవంబరు ౧౫ వ తేదినాడు కేరళదినోత్సవ సందర్భ సమయమున విదేశవస్త్రముల దుకాణమువద్ద పికెటింగుచేసినందుకు ఏడుగురు వాలంటీర్లరెస్టు చేయబడిరి. అటవీసత్యాగ్రహులకు సాయపడినాడని బొప్పాజి గ్రామమున సబుకు ౬ నెలల కఠినశిక్ష విధింపబడెను.

ధాన్యపు వర్తక సంఘాధ్యక్షులం ఆరెస్టునట్ల తెమయు సమ్మతి దెల్పుచు బొంబాయి నగరపు ధాన్యపుమార్కెట్టు మూయబడెను.

పోలీసు కమీషనరుగారి ఉత్తరువు నుల్లంఘించిన బాబు హరిశ్చంద్రగారికి ౧ సంవత్సరము కఠినశిక్షయును ౫౦ రూపాయల జరిమానాయును విధింపబడెను, బొంబాయిపోలీసు పెలోల నుల్లంఘించి నందుకు ఒకవిద్యార్థికి ౯ నెలలు కఠినశిక్షయు ౧౦౦ రూపాయలు జరిమానాయును విధింపబడెను.

విప్లవాందోళనోద్యమమున చేరిన వాడనిఎంచి భటీమనందును ౫౧ క్రి. ౧౧౦ సెక్షన్నుక్రింద దండించబడిరి గాను ౨౦౦౧ రూపాయల జామీను కోరిరి.

ఢిల్లీమునిసిపాలిటీ ౭ వ వార్డుకు దాటిరాకూడదని యుఅక్రమ సంఘములతో పాల్గొనకూడదనియు క్యాపిటల్ సంపాదకులగు మహమ్మదు ఉస్మానుగారికి ఆక్షేపాజారీచేయబడెను.

## ఇండియా ప్రభుత్వమువారి రైళ్లు

రాబడి తగ్గుట

ఢిల్లీ, నవంబరు ౧౨:—

ఇండియా ప్రభుత్వమువారి రైళ్లలో అక్టోబరు ౨౯ వ తేదితో అంత్యమయ్యే వారమునందు మొత్తము రాబడి రూ. ౧౭౭ లక్షలు గతవారమున కన్నయిది రూ. ౯ లక్షలునష్టము.

## ఇండియానుండి బంగారు ఎగుమతి

౯౩ కోట్లు పోయెను

బొంబాయి, అక్టోబరు ౧౨:—

బొంబాయినుండి విదేశములకు ౧౨ వ తేదీన రూ. ౧౯,౨౪౩,౦౭౬ విలువగల బంగారము ఎగుమతిచేయబడెను. గడచిన వారముకన్న యీవారము రూ. ౧౦,౯౭౯,౫౭౬ ఎక్కువయెయ్యెను, ఇంగ్లాండులో బంగారు పరిమాణము తీసివేసినప్పటినుండి యిప్పటికి రూ. ౯౩౧,౭౨౦,౯౨౨ విలువగలబంగారము ఎగుమతి చేయబడెను.

[ఫ్రీ. ప్రె.]

## బెజవాడ లాఠీచార్జి

బెజవాడ, నవంబరు ౧౮

కొటూరు గ్రామమునకు జేరినవారు తెలియు కొందరితోగూడ పశ్చిమ కృష్ణాజిల్లా పర్యటన యుంతయును పెలగినిసత్యాగ్రహ ఉద్యోగస్తులు శిబిరముక్రింద ప్రవేశించినతోడనే పోలీసువారు వారినందరిని లాఠీలతో కొట్టి పోలీసువారు లాకప్పు నందుంచిరి.

## స్థానికవార్తలు

## హిమాయత్సాగరు వ్యవసాయ ప్రదర్శనము

౧౯౩౭ అక్టోబరు, ౨౯ వ తేది శుక్రవారమునాడు హిమాయత్సాగరులో ప్రధానపరీక్ష భూమి దగ్గర వ్యవసాయ ప్రదర్శన మొకటి జరిగినది. జనులందరికిని, ముఖ్యముగా, కర్షకులకును ఖర్చును తగ్గించు మేలురకపు కృషి పద్ధతులను సస్యోత్పత్తి పద్ధతులను, కూరగాయల తోటలను పండ్లతోటలను వృద్ధిచేయు పద్ధతులను తెలియబరచుటయే ఈ ప్రదర్శనముయొక్క ముఖ్యోద్దేశము.

మన్ను టకును, భూమి చదునుచేయుటకును, విత్తుటకును, కోతకును అనుకూలములగు సాధనముల నుపయోగించు విధము ప్రదర్శింపబడెను. పొలములేని పెంటను కసపుపూడిని యెరువుగాచేయు విధముకూడ ప్రదర్శింపబడెను. వివిధ కృషి కార్యముల కుపయోగించునట్టివియు కర్షకుల కష్ట... తగ్గించునట్టివియు అగు పద్ధతులు తెలుపబడెను.

శాస్త్రీయ పద్ధతులపై ఎక్కువపంట నిచ్చు ... అను దాలను ఉత్పత్తిచేయుటలో గమనింపదగిన వ... లు ఫోటోగ్రాఫుల మూలమునను పటముల మూలమునను వివరింపబడెను. అటువంటి విత్తనముల మాదిరీలు చూపించి, వాటికిని సాధారణమైన వాటికిని కలభేదములు తెల్పబడెను.

పైరకు కలుగు రోగములు, వాటిని నిరోధించు మార్గములు, అందులకుపయోగించు సాధనములు విశదీకరింపబడెను. నాగబాళిని అన్నదపురుగు ఎట్లు నాశనముచేయునో ప్రదర్శింపబడెను.

వివిధ వృక్షముల బెంచుటకు అనుకూలముగా పలురకముల మన్నును కలుపుటయు చెట్టుకుచెట్టుకు మధ్య సందువదలుటయు—వీటినియమములు తెలుపబడెను. సాధారణమైన తోటపనులన్నియు చూపబడెను. పండ్లను సంరక్షించుటయు, వాటిరసమును తయారుచేయుటయు వివరింపబడెను.

శ్రేష్ఠమైన కోళ్లజాతి ప్రదర్శింపబడెను. ఇవి బలియుటకును, ఎక్కువగ్రుడ్లు పెట్టునట్లు చేయుటకును అనుకూలించు మేతరకములు చూపబడెను. పొదుగుట కుపయోగించు యంత్రములు చూపబడెను. మేత తక్కువ ఖర్చు అగుటకును గ్రుడ్లను జాగ్రత్తచేయుటకును, వాటిని బంధించుటకును సరియగు ఉపాయములు తెలుపబడెను. సదను పక్షులకు సాధారణముగా వచ్చు రోగములును తన్నివారణ ఔషధములును తెలుపబడెను.

కృష్ణా మాల్వీజాతి ఆవులు ప్రదర్శింపబడెను. అవి పాలిచ్చుటకును పొలపుపనికి మంచికోడెల నీనుటకును తగినవి.

అన్నిచోట్లను శాఖాధికారులు ద్రష్టలకు పలయు వివరములను విశదీకరించిరి.

సుమారు నాల్గువేల జనులు చూచుటకు వచ్చిరి. వారికి ప్రత్యేకమగు సహాయములు చేయబడెను. ప్రతి గంటకును మోటారులారీలు వచ్చుచు పోవుచుండెను. అనేక బళ్లనుంచి శిక్షాశాలలనుంచి విద్యార్థులు ఎక్కువగా వచ్చిరి. అత్రాఫుబల్దా జిల్లానుండి పిలిపింపబడిన రైతులకు హిమాయత్సాగర ప్రదర్శకుల ఖర్చుతో భోజన వసతులును రానుపోను ఖర్చున్ను యియ్యబడెను.

ప్రదర్శనమునకు వచ్చినవారిలో చాలమంది యవకొరముగైరా సర్కారువారి పశుపోషణాలయమునకు పాలు వెన్న తయారుచేయుట మొదలగు పనులను, శాల పారిశుద్ధ్యమును, తయారుగాబడిన సామగ్రి నాణెమును చూచిమెచ్చిరి.

### తక్కువవెలకు పెట్రోలు

హైదరాబాదు స్టేషను రోడ్డునందు వెస్టరన్ యిండియా ఆయిల్ డిస్ట్రిబ్యూటింగు కంపెనివారికి ఏజంట్లు అగు గార్డా కంపెనివారు తక్కువధరకు పెట్రోలును సప్లైచేయ గల్గుచున్నారు.

---

దొంగ సైక్లోస్టైల్ నోట్లను చేయువారి సంఘమునకు చేరినవాడని బొంబాయిపోలీసులు ఆజీజా అనునతనిని కోరినందున రైల్వే డిటెక్టివు పోలీసు యిన్స్పెక్టరు సికిందరాబాదులో అతనిని పట్టుకొని మేజిస్ట్రేటు వద్దకు పంపెను. మేజిస్ట్రేటు పోలీసువారితో కూడ అతనిని బొంబాయికి పంపెను.

---

## ఒక రాజ కుటుంబము నందు దాయాధికారము

## పెండ్లియైన కూతురికా? పెండ్లి కానిదానికా?

### మితాక్షరి ఇరువురికి అనుకూలము

హైదరాబాదు (దక్కను) నవంబరు ౯

కార్యనిర్వాహక సభవారు (యగ్జిక్యూటివు కౌన్సిలు) విచారించుచుండిన ఒక ముఖ్యమైన దాయాధికార వ్యవహారమునందు రెండుపక్షములవారి వాదములు పూర్తియైనవి.

రాజారావు రాంభానుగారు మహారాష్ట్ర నాయకుల వంశమును పాలించినవారు. వారితరువాత వచ్చిన మూడవ రాజారావు రాంభానుగారు చనిపోవునపుడు ౪౩ పల్లెలు గల్గి సంవత్సరమునకు ౭౧,౧౧౦ రూపాయల అదాయము నిచ్చు ఒక యిస్టేటును వదలిరి. చావకముందు వారు పెండ్లి కాకయున్న తన చిన్నకూతురగు తారాబాయికి యస్టేటు నుచేందవలెనని యు, పెండ్లియైన పెద్దకూతురగు గజాబాయికి నెలకు ౧౦౦౦ రూపాయలు లాభలెవనియు శాసనరికను తేల్చెను. అయినను తండ్రి చనిపోయినతర్వాత యిరువురు సమానులను అస్తిని సరిసమానముగా పంచుకొని యనుభవించుటకు ఒప్పుకొనిరి.

తర్వాత కేసును అతియా శాఖవారు విచారించిరి. కవిూషనరుగారు సూచు డిక్రీ తమలో తాము కుదుర్చుకొన్న ఒప్పందమునకు వ్యతిరేకముగా నుండెను.

ఇక్తియారు వివాద తారాబాయిరాణి యగ్జిక్యూటివు కౌన్సిలుకు అప్పీలు చేసెను. అమెతరపున వకీలు అతియాతు శాఖలో హిందూధర్మశాస్త్రము మునల్మాను షరీయతునున్న అనుసరింపబడునవియు, మితాక్షర ధర్మశాస్త్రమున్ను బ్రిటిషు ఇండియా కోర్టులలోని తీర్పులున్ను, ప్రివీకౌన్సిలు తీర్పులున్ను, పెండ్లియైన పిల్లకంటెను పెండ్లి కాని కూతురికే ముందు దాయాధికార హక్కు కలదని ఒప్పుకొన్నవనియు వాదించెను.

ఎదుటి పక్షము యొక్క వకీలు, పూర్వపు హిందూ ధర్మశాస్త్రములో వివాహితకును అవివాహితకును ఎట్టిభేదము పాటింపబడలేదని, మితాక్షరి ప్రకారము ఒకరికి ముందు హక్కులుండునని నిజమే. అయితే కాత్యాయనుడు, బృహస్పతి, గౌతముడు మొదలగువారలు దానికాధారము. వీరు మితాక్షరముయొక్క నిర్ణయమును ఒప్పుకొనుటలేదు.

కొలవుల కూడ జన్మముబట్టి యుండును. కాబట్టి పెద్ద కూతురికి కొలవుయు హక్కున్నది అని వకీలుగారనిరి.

తీర్పు చెప్పలేదు.

### ఉద్యోగపు మార్పు

నవాబు ... బహదూరుగారు రెవిన్యూశాఖకు సహాయ కార్యదర్శి. వీరు ౨౪ రోజులు సెలవు తీసికొన్నందున వప్పుడు బీదలలో డివిజనలు కలెక్టరుగానున్న మౌల్వీ సయ్యద్ ... గారు తాత్కాలికముగా నియమింపబడిరి. జీతము నెలకు ౩౦౦ రూపాయలు మొదలు ౬౦౦ రూపాయలవరకు నుండును.

## బాలికల ఉన్నత పాఠశాల రెసిడెన్సి బజారు

దీపావళి సందర్భమున ... రుక్మిణమ్మగారును; శ్రీమతి సరస్వతీబాయమ్మగారును ... సుల్తాన్బజారు, ఇంటింటికివెళ్లి కడు స్త్రీ విద్యార్థినులు సంపాదించి పంపిన చందాల వివరములు:

| | | |
|---|---|---|
| శ్రీమతి వేములపల్లి పిచ్చమ్మగారు | రు. | ౧-౨-౦ |
| ,, కోదాటి మంగమ్మగారు | | ౧-౦-౪ |
| ,, కందూరు నరసింహమ్మ ,, | | ౧-౦-౮ |
| ,, భాగీరథమ్మగారు | | ౫-౦-౦ |
| ,, ఎనుగి అంతమ్మగారు | | ౧-౦-౦ |
| ,, సావిత్రమ్మగారు | | ౧-౦-౦ |
| ,, గవ్వా సత్తెమ్మగారు | | ౧-౦-౦ |
| ,, వెంకాయమ్మగారు | | ౧-౦-౦ |
| ,, భోనగిరి వెంకమ్మగారు | | ౧-౦-౦ |
| ,, సోనాబాయిగారు | | ౧-౦-౮ |
| ,, ఉప్పల లక్ష్మమ్మగారు | | ౧-౦-౦ |
| ,, యామ మంగమ్మగారు | | ౧-౦-౦ |
| ,, రుద్రంగి సోమమ్మగారు | | ౧-౦-౧ |
| ,, సోమకాంతమ్మగారు | | ౧-౦-౪ |
| ,, కోవూరి దేవమ్మగారు | | ౧-౦-౦ |
| ,, సింగిరికొండ గోపమ్మగారు | | ౧-౦-౪ |
| ,, రుద్రంగి నరసమ్మగారు | | ౧-౦-౦ |
| ,, కప్పగంతుల సీతమ్మగారు | | ౦-౭-౦ |
| ,, బిక్కు పార్వతమ్మగారు | | ౦-౨-౦ |

మొత్తము రు: ౨౧-౧౦-౦

పైమొత్తమును మేమెంతో గౌరవముతోను, గర్వముతోను కృతజ్ఞతాపూర్వకముగ నందుకొనుచున్నాము. ఈ పాఠశాలకొరకు మాసోదరీమణులు ఇంటింటికితిరిగి దీపావళీ సందర్భమున నిట్టి పుణ్యకార్య మొనర్చుట క్రొత్తదియే యగును. ద్రవ్యమిచ్చినవారందరును సోదరీమణులే. ఆంధ్ర సోదరీమణులకు వీరు మంచి యుదాహరణమును చూపించినారు. ఈ పాఠశాల అభివృద్ధి కీట్టి స్త్రీరత్నముల తోడ్పాటు ప్రశంసార్హము. ఈమొత్తము బాలికా పాఠశాల లెక్కలలో కట్టబడినది:

✓ సు. ప్రతాపరెడ్డి బి. ఏ. బిఎల్.
మా. హనుమంతరావు
కార్యదర్శులు.

---

### మహారాజా సర్ కిషన్ప్రసాదు గారు

డై ౧౨ వ తారీఖున అల్వాల వగరుకు పోయిరి. కొంతకాల మచటనే యుందురు.

### ప్రకృతి వైపరీత్యము

నవంబరు ౧౪ వ తేదీన గుల్బర్గాకుచేరిన చిద్గూపలో ఒక నిమ్నజాతి స్త్రీపండ్లతో పుట్టుకొనియున్న శిశువును కనెను.

### సెషన్సుకు పంపబడుట

మొదటి తరగతి మేజిస్ట్రేటు అండర్సన్గారు లోహవర్తకుడగు బాలరాజును అతనితోడు దొంగలను ఇం. క్రి. ప్రొ. కోడు ౪౧౫ సెక్షను క్రింద నేరముమోపి సెషన్సుకు పంపెను కేసు ౨౧ వ తేదివరకు వాయిదా వేయబడెను.

గోలకొండ పత్రిక
అంగీరస నామ సం॥ కార్తీక బ॥ ౬
శనివారము

## హిమాయత్సాగరునందు వ్యవసాయ ప్రదర్శనము

ఈ అక్టోబరు నెలలో ౨౭వ తేదినాడు మన సర్కారు వ్యవసాయశాఖవారు హిమాయత్సాగరు నందలి పరీక్షాక్షేత్ర భూమి పగ్గర చక్కని ప్రదర్శనమును జయప్రదముగా జరిపిరి. ముఖ్యముగా సేద్యము వృత్తిగా గల్గి యుండువారికి పంటలు పండించుట యందును పండ్లతోటలను, కూరగాయల తోటలను పెంచుట యందును, కోళ్లు మున్నగు జంతువులను పెంచుట యందును, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితము నిచ్చునట్టి పద్ధతులను సాధనములను తెల్పుటయె యీ ప్రదర్శనమునకు ముఖ్యోద్దేశ్యమై యుండెను, ఈ యుద్దేశ్యము సఫలమగుటకు అధికారులు బాగుగా పాటుపడిరనియే జెప్పవచ్చును. సేద్యముచేయువారు మన దేశమందు తరుచుగా అతి ప్రయాసచే జీవితమును గడపువారుగా నున్నారు. పట్టణావరుదూరమున నుండు పల్లెలనుండి ఇట్టి ప్రదర్శనములు జరుగు చోట్లకు పో నిచ్ఛగించరు. ఇందువలన సర్కారు వ్యవసాయ శాఖవారు అత్రాఫు బల్దా జిల్లానుండి పిలువగా వచ్చిన కృషీవలులకు హిమాయత్సాగరు వద్ద భోజన సౌకర్యముల నేర్పరచియు, రానుపోను ఖర్చులనిచ్చియు తోడ్పడినారు. ఇది యెంతయు ప్రశంసనీయము.

ప్రదర్శనమునందు సేద్యములోని వివిధకార్యముల కుపయోగించు శ్రేష్ఠతర సాధనములు చూపబడెను వాటిని ఉపయోగించు విధము తెలుపబడెను. కృషీవలుని కష్టమును తగ్గించు యంత్రములు, వివిధ కృషికార్యముల కుపయోగించునట్టివి ప్రదర్శింపబడెను. వీటిని చూచిన సేద్యగాండ్రు యీ సాధనములగు యంత్రములను తమ పొలములయందు వెంటనే ఉపయోగించుటకు పూనుదురనునది సందిగ్ధము. ఈ నవీన యంత్రములు ఎక్కువ ఖరీదుగలవి. అదియునుగాక ఒకని యధీనమున ఎక్కువ భూమి యున్నపుడే గాని యవి తగిన ఫలితము నీయజాలవు. ఈకారణములచే యంత్రముల నుపయోగించుటకు రైతులు సంకోచింతురు. ఈ లోపములను సవరించుటకు సహకార పద్ధతి ముఖ్యమగు మార్గము. ఆ పద్ధతి జయము గాంచుటకు సర్కారువారు ఎక్కువగా తోడ్పడ వలయును.

ఎక్కువ పంటనిచ్చు ధాన్యజాతులను పెంచు విధము ప్రదర్శనమందు తెలుపబడెను. అట్లె వరి జాతులను ఆముదాల జాతులను ప్రదర్శింపబడెను. వీటి విత్తనములు ఎక్కడ రకములనుండి ఎట్లు శోధింపనో తెలుప బడెను. ఈ సందర్భమున ప్రదర్శనాధికారు లిచ్చిన సూచనల నన్నింటిని కర్షకులు అనుసరించుట సులభము. అన్నియు వారు అనుసరించెదరని మేము నమ్మెదము.

అనేక జాతుల ఫలవృక్షముల పెంచుటయందు రెండు మూడు రకముల మొక్కలను కలుపుటయు, చెట్టుకు చెట్టుకు నడుమంచుటయు ఇవి మొదలగు తోటపనుల నియమములను, ఆ నియమములను అనుసరించినందున పొందిన ఫలిత విశేషములను ప్రదర్శకులు సదృష్టాంతముగా విశదీకరించిరి. ఎరువుల విషయమునకూడ అవలంబింపవలసిన ఉపయుక్తతర విధులును తెలుపబడెను. గ్రామముల యందలి కర్షకులు ఎంతో అనుభవము కల మనకన్న యీ యంత్రవాదులకు యేమి తెలియునని భ్రమింపక యీ సూక్ష్మ విషయముల నన్నింటిని ఆచరణకు దెచ్చినచో మునుపటికన్న యెక్కువ లాభము పొందగల రనుటకు సందేహము లేదు.

మన పూర్వ శాస్త్రములయందు కృషి వాణిజ్య పశుపాల్యములను ఒక వర్ణమువారికే వృత్తులగా నియమించినారు. ఇందువలన యీ మూడింటి కెంత సమీప సంబంధమో తెలియుచున్నది ఈ దృష్టితో జూచిన సేద్యము వృత్తిగాగలవాడు పశుపాల్య విషయములను కొన్ని వాణిజ్య విషయములను గురించికూడ తెలిసికొనిన లాభ మెక్కువయని స్పష్టమగును. హిమాయత్సాగర వ్యవసాయ ప్రదర్శకులు వ్యవసాయవిషయములకు సంబంధించిన ప్రదర్శనములతోబాటు పశుపాల్యమునకు సంబంధించినట్టి విషయములు కూడ ప్రదర్శించుట ఉపపన్నముగ నున్నది. కోళ్లు మొదలగు వానిని పెంచువిధము, పండ్లను దూరస్థానములకు పోవునపుడు కుళ్లకుండనట్లు సంరక్షించు పద్ధతులు యివి యన్నియు ప్రదర్శనమందు వివరింప బడెను.

ఈ ప్రదర్శనమునకు సుమారు నాల్గువేల మంది వచ్చియుండినట్లు తెలియుచున్నది. అనేకులు విద్యార్థులును వచ్చియుండిరి. ఈ ప్రదర్శనమునకు వచ్చినవారు సర్కారువారి పశురక్షణస్థానమునకు పాలు వెన్నచేయు గృహమునకు చూడబోవుట ప్రదర్శనము యొక్క జయమును సూచించుచున్నది.

## ప్రతి వార కాలమాన నివేదిక

౧౩౪౨ ॥ ఆజూరు ౨౪వ తేదితో అంత్యమగు వారము

ముఖ్య విషయములు

శీతోష్ణస్థితి:— ఈ వారములో అచ్చటచ్చటను కొద్దిగా వానచినుకులు పడెను. సరాసరి సంస్థానమునకు ౨౮ సెంట్లు కురిసెను.

పైరులు:— బీదరు నిజామాబాదులలో అచ్చటచ్చట చెరకుపైరు పెరుగుచున్నది. ఖరీఫు కోత జరుగుచున్నది. రాయచూరులో కొన్నిచోట్ల నిలచియున్న పైరు వర్షములు చాలనందున సరిగాలేదు. అబిపైరు [illegible] తృప్తికరముగా నున్నది. మెదకు నిజామాబాదు కరీంనగరు జిల్లాలలో కొన్నిచోట్ల వర్షములు లేనందున [illegible] కొన్ని చోట్ల పురుగుపట్టి [illegible] జరుగుచున్నది, రాబీని యింకను [illegible] విత్తుచున్నారు. యితరమగు చోట్లలో అది మొలచుచున్నది.

వ్యవసాయ సామగ్రి:—నీరు, మేత చాలినంత ఉన్నది. ఔరంగాబాదు, ఫర్బణి, నాందేడ్ బీదర్, మెదక్, మహబూబునగరు, నల్గొండ నిజామాబాదు, వరంగల్, కరీంనగరు జిల్లాలలో అచ్చటచ్చట పశువులవ్యాధి బలముగా నున్నది.

ధాన్యముల ధరలు:—చిల్లర అంగళ్లలో ధరలు

| | | | | |
|---|---|---|---|---|
| గోధుమలు | హాలీ | రూపాయి | ౧౪-౮॥ | శేర్లు |
| బియ్యము | ,, | ,, | ౭॥ | ,, |
| జొన్నలు | ,, | ,, | ౧౫॥ | ,, |

పోయినవారములో యిదేక్రింది విధమునయుండెను

| | | | | |
|---|---|---|---|---|
| గోధుమలు | హాలీ | రూపాయి | ౧౪ ౮॥ | శేర్లు |
| బియ్యము | ,, | ,, | ౭ | ,, |
| జొన్నలు | ,, | ,, | ౧౫ | ,, |

పోయిన సంవత్సర మిదేవారమునందు చిల్లర ధరలీ క్రింది విధమున నుండెను.

| | | | | |
|---|---|---|---|---|
| గోధుమలు | హాలీ | రూపాయి | ౧౪ ౭౪ | శేర్లు |
| బియ్యము | ,, | ,, | ౯౪ | ,, |
| జొన్నలు | ,, | ,, | ౨౦ | ,, |

౧౯౩౨ సెప్టెంబరు ౨౨ మొదలుకొని అక్టోబరు ౬ వ తేది వరకు మ॥ ఘ॥ వ నిజాము రాష్ట్రములో సరాసరి మొత్తము మీద వివిధ ధాన్యముల చిల్లర ధరలను చూపించు పట్టిక.

| ధాన్యముపేరు | హాలీ రూ॥ ౧కి | శేర్లు | చటాకులు |
|---|---|---|---|
| మొరటు బియ్యము | ,, | ౭ | ౧౧ |
| మొదటిరకంపప్పు | ,, | ౧౬ | ౩ |
| రెండవ రకంపప్పు | ,, | ౧౮ | ౦ |
| గోధుమలు | ,, | ౮ | ౯ |
| జొన్నలు | ,, | ౧౩ | ౧౪ |
| సజ్జలు | ,, | ౧౩ | ౯ |
| రాగి | ,, | ౧౯ | ౯ |
| మొక్కజొన్నలు | ,, | ౧౪ | ౬ |
| ఉలవలు | ,, | ౧౧ | ౧౧ |
| ఉప్పు | ,, | ౭ | ౧౨ |

## నిజాము రైతు

హుజూరు నగరు

ప్రపంచమునందలి ప్రజల కెల్లరకును రైతు జీవనాధారము. రైతు లాభ నష్టములు ప్రజలవి. ప్రతివారును కృషీవలుని సంతృప్తి కొరకును అతని శ్రేయమునకును పాటుపడ వలసి యుండును. రైతు బీదయైన రాజ్యము బీద యగును.

ప్రస్తుతము మన నిజాము రైతుస్థితి కడు విచార కరముగానున్నది. పునాసపైర్లు సన్నగిలినవి. కొన్ని ప్రదేశముల యందు వర్షములులేక ఆబికాస్తు కాలేదు మరికొన్ని ప్రదేశములలో నీరుచాలక తలవు అయినవి ధరలు యేటేట కడుం గడు సన్నగిలుచున్నవి. కృషీవలుని సమస్త రాబడి సేద్యముపై ఆధారపడి యున్నది. అదియే శూన్యమైన అతడు తన ఆలుబిడ్డల బ్రతికించుటెట్లు సర్కారి రకం చెల్లించుటెట్లు? పునాస ఆబీకిస్తుల గడువులు సమీపించుచున్నవి. నైజాము రాష్ట్ర పైరుల దుస్థితి స్థానిక పత్రికలు నివేదించుచున్నను తగు రీతిని ఆదరించువారు లేరైరి. రైతు కష్ట నష్టములను దయార్ద్ర హృదయులై యథార్థమును గమనించి తగు సౌకర్యములను ఆబి కిస్తులవరకు ఒనగూర్తురని ప్రభుత్వమును ప్రార్థించుచున్నాము.

తడకమళ్ల శేషగిరిరావు

# పల్లెటూరి ప్రజల నివేదనము

## టిక్కెట్లులేని యాత్రికులు

కోర్టు ముగియువరకు శిక్ష.

నవంబరు ౧౫ వ తేదినాడు పందర్పూరునుంచి వాడీ ద్వారా సికిందరాబాదుకు ప్రయాణముచేయు ౩౫ మంది యాత్రికులను పోలీసువారు రైల్వేలకు సంబంధించి మొదటి తరగతి మేజిస్ట్రేటు వద్దకు తెచ్చిరి.

మేజిస్ట్రేటుగారు వాండ్లను చూచినప్పుడు వాండ్లు సలాములుచేసి దయకోరిరి.

మేజిస్ట్రేటువాండ్ల వద్ద ఒక్కొక్కరివద్దను ఒక అణా జుర్మానా వేయుమనెను. డబ్బులేనిచో కోర్టు ముగియునంతవరకు వారిని నిర్బంధించుమని యాజ్ఞాపించెను.

వారివద్ద డబ్బులేనందున కోర్టు ముగిసినతర్వాత పోలీసులు వారిని వదలిరి.

౧౮ వ తేది యిట్లే ౨౫ మంది కాజీపేటనుండి వచ్చిపట్టుపడినపుడు మేజిస్ట్రేటు కోర్టు ముగియునంతవరకు నిర్బంధమును విధించెను.

## జగిత్యాల

(స్వకీయ విలేఖరి)

జగదీశ్వర గ్రంథాలయ పునరుద్ధరణ

అంగీరస సం॥ కార్తీక శు॥ ౧౫ తేదిన శ్రీయుత ధర్మ జగపతిరావు (గారు) దేశముఖుగారి ఇంట్లో సభ్యులు సమావేశమై శ్రీ జగదీశ్వర గ్రంథాలయమును పునరుద్ధరించి సక్రమముగా నడుపుటకై ఆలోచించి యీ క్రిందివారిని అధికార వర్గముగా యెన్నుకొనిరి

అధ్యక్షుడు శ్రీయుత ధర్మ చొక్కారావుగారు దేశముఖు

ఉపాధ్యక్షుడు శ్రీయుత చాకుంట కిషనరావుగారు దేశపాండ్య దేశముఖు

కార్యదర్శి జి. కిషనరావు వకీల్ గారు

సహాయ కార్యదర్శి వీరపల్లయ్యగారు

కార్యనిర్వాహక వర్గము

శ్రీయుత ధర్మ జగపతిరావుగారు దేశముఖు

,, శ్రీనివాసరావుగారు వకీల్

,, సత్యనారాయణ మూర్తిగారు

,, గోవిందస్వామిగారు

,, రామగోపాల్ రావుగారు పేష్కారు

,, డి. హనుమంతరావుగారు

,, మాధవరావుగారు వకీల్

,, రామానుజము నాయుడుగారు

,, శాశెట్టి హనుమాండ్లుగారు

కోశాధ్యక్షుడు—జవ్వాజి పుల్లయ్యగారు

పైవారు కార్యనిర్వాహక వర్గముగా ఏర్పడిరి:

నెలకు ౫-౦-౦ లు వా॥ ఒక లైబ్రరీయనున్న రు ౩-౧-౨-౦ లు అద్దెకు ఒక ఇల్లున్ను తీసుకొనబడినది

రు ౧౦౦ లకు పైగా విరాళములును రు ౧-౨-౦-౦ లకు పైగా చందాలును చేయబడినవి.

### జగిత్యాల గ్రంథాలయము

(విలేఖరి)

ఇచ్చట పూర్వ మొక గ్రంథాలయము స్థాపింపబడియుండెను. కాని స్థానికులయందు శ్రద్ధ సన్నగిల్లుటవలన పుస్తకము లొక పెట్టెలో బంధింపబడి యొక వర్తకు పొదరుని యింటిలో యుండినవి.

ఇటీవల (౬-౨-౮-౨) కేంద్ర సంఘ ప్రచారకులగు శ్రీయుత ఉన్నవ వెంకటరామయ్యగా రిచ్చటికి వచ్చిరి. సభాసదుల నొకచోట సమావేశపరిచిరి, గ్రంథాలయమును క్రమ ప్రకారము జరుపుటకు నిశ్చయింపబడినది. రు ౧౦౦ లకు పైగా విరాళములు, చందాలు చేయబడినవి. నెలకు రు౧-౨ ల చందాలు స్థిరమైనవి. కార్తీక బ. ౨ నుండి గ్రంథాలయము తెరువబడిన ప్రవేశ్శారణమైనది. ఇట్లుకిరాయకు కుదిరించినారు, లైబ్రేరియను (పుస్తక పాలకుడు) ఏర్పరుపబడినాడు. ముందు బహుశః ఈ గ్రంథాలయమునకు మంచి దినములు రాగలవు. జగిత్యాలవంటి గొప్పస్థలమున గ్రంథాలయము బాగుపడుట గొప్ప పనికాదు.

కేంద్ర సంఘ ప్రచారకులు ఇచ్చటి నుండి మెట్టుపల్లి వెళ్లిరి. అచ్చటినుండి కోడిమేలకును, నేమలికొండకును వెళ్లనున్నారు.

## వేల్పూరు రైతుల స్థితి

"ఈ నాల్గు సంవత్సరములనుండి మా వేల్పూరు రహెదారులు హీనదశను యెరుగనివారు లేరు. గత సంవత్సరమే సువర్ణ మొదలగు వస్తువులను విక్రయమొనర్చి సర్కారువారికి పన్ను చెల్లించినారము. ఇప్పుడట్లు కడతేరుటకూ యని అలుపిల్లల ముఖము చూచుట మేగాని వేరుగతి లేదాయెను. ఈశ్వరుండు శ్రీ శ్రీ. మహా ఘనతవహించిన నైజాం ప్రభు హృదయములో మామొర వినునట్లు ప్రసాదించుగాక" అని నారాయణ గుమాస్తా కొత్వాలిగారు ప్రార్థించుచున్నారు.

## మాతంగ యోగిని

హైదరాబాదు. నవంబరు 18:—

(ఒక విలేఖరి)

ఇక్కడికి సుమారు ౧౨ మైళ్ల దూరమున నుండు గాజుల రామారం అను గ్రామమున ఒక మాతంగియోగిని కలదు. ఆయోగిని కిప్పటికి ౨౮ సంవత్సరములు వయస్సుండును. ఆమెకు తలిదండ్రులుగూడ గలరు. ఆమె అవివాహిత. ఆమె ౫ వ యేటనుండియు భగవంతుని పూజించుట యందే కాలము గడుపుచుండెను ఆమెకు గురు అనియారములయందు ఆశేశము గల్గియుండును. ఆమె వేళలయందు దామె యెదుట నిలువబడువారికి వారి కష్టసుఖములు, జీవితము గురించియు ముఖము జూచినంత మాత్రమున చెప్పుచుండును. ఈ సంగతి నేను చాల రోజులనుండి వినుచున్నాను పై విషయమెంత నిజమోయని గురువారము నాడు నేను ముగ్గురు మిత్రులతో గూడి వెళ్లియుంటిని.

మేమచ్చటికి వచ్చునరికి పూజనొగాను పుష్పములుగోయుచుండెను తరువాత మేము పాదముల శుభ్రపరచుకొని లోనికి వెళ్లితిమి ఆమె యింటియందే పూజ గది గలదు పూజానంతరమామె పీటమీద కూర్చొని రుద్రాక్షమాల ధరించి ఆవేశ పూరితు రాలాయెను నేను మామూలుగా పదకొండు గంటలనుంచి యెదుట నిలువబడగా నా కాశ్చర్యము కలుగునట్లు నన్ను జూచి నవ్వి "నన్ను పరీక్షించుటకా మిత్రులతోగూడి వచ్చితివి" అని ప్రశ్నించి నాకుకొన్ని జరిగినవృత్తాంతములు జెప్పెను నామిత్రులకుగూడ వారివారి సంగతుల చెప్పెను.

## వరంగల్లు జిల్లా గ్రంథాలయములు

ప్రతాపరుద్ర గ్రంథాలయము

వరంగల్లు చెంతగల హనుమకొండలోని యీ నిలయ వార్షికోత్సవము తాసీలుదారు గోవిందరావు పంతులువారి యాజమాన్యమున మహా వైభవముగ జరిగినది. హనుమకొండలోని భాషాభిమానులగు న్యాయవాదులు ఉద్యోగులు, విద్యార్థులు సభా కార్యక్రమమున పాల్గొనిరి. గ్రంథాలయ యోద్యమమును గూర్చి శం. అప్పన్న శాస్త్రి, దూపాటి వేంకటరమణాచార్యులు, పట్టాభిరామ రాజు, రామరావు, మున్నగువారు ఉపన్యసించిరి. గ్రంథనిలయమునకు స్వగ్రంథములు ఎనిమిది రూపాయీల వెలగలవి ఉచితముగ నిచ్చుటకు వేంకటరమణాచార్యులు వారు వాగ్దాన మొనరించిరి. హనుమకొండ వాసులు దాదాపు ఏబది రూపికలు చందా వేసిరి. ఈ నిలయమున దాదాపు ౧౦౦౦ పుస్తకములు కలవు. స్వంత గృహము లేదు. కార్యదీక్షా దురంధరులగు యువకులీ నిలయము వృద్ధికి సర్వవిధముల పాటుపడుచున్నారు. నిలయమునకు స్వంతభవన మేర్పడువరకు నొక ప్రముఖుడు తనగృహమును గ్రంథాలయమునకు కొంతసంగి ఉదరించినాడు. చిరకాలమునుండి పెక్కువిధముల వృద్ధికి నిరోధములగు ఇబ్బందుల ననుభవించిన యీ నిలయము నేటికి వార్షికోత్సవము గావింపగల్గుట సంతోషకరము. గ్రంథాలయోద్యమాభిమానులకు జరిత్ర స్థలమగు మెట్టుగుట్ట మీద నొక ప్రముఖుడును గ్రామములో యువకులును మృష్టాన్నములు ఫలాహారము లొసంగి యాదరించిరి. కేంద్రసంఘ సంచార కార్యదర్శిగారుఉన్నవ వెంకటరామయ్యగారు ఈ వార్షికోత్సవమునకు వచ్చి గ్రంథాలయములు పౌరజీవనము గురించి చాల గంభీరముగ భాషించిరి. సభ జయప్రదముగ ముగిసినది.

రాజరాజనరేంద్ర గ్రంథాలయము

హనుమకొండలోని ఈ గ్రంథ నిలయమునకు గృహ నిర్మాణ యత్నము చురుకుగా జరుగుచున్నది. భాషాభిమానులును ఉదార స్వభావులునగు పాలపర్తి సత్యనారాయణగారు స్వయముగ జనుల దర్శించి భవననిర్మాణము స్థిరముగ నుంచుటకు

ప్రయత్నించుచున్నారు. ఒకభాగము కప్పుపూర్తియైనది. గోడలను కట్టుట ముగిసినది. ప్రధాన భవనము పదునెనిమిది అడుగుల ఎత్తుతో చాల రమణీయముగా నుండును. భవన ప్రదేశము చాల యోగ్యమైనది. అన్నివైపుల విశాలమగు ఆవరణముగలదు. గుప్తదాతలు కలపయు జాళ్లు ఇతర పరికరముల నొసంగి సర్వవిధముల తోడ్పడుచున్నారు. ఇంతత్వరలో పని జరుగుటకు కాకతీయ సామ్రాజ్య సభాకాలమున శ్రీ ధర్మవీర వామన నాయకులవారు గావించిన హితోపదేశము కార్యనిర్మాణక్రమమె ప్రధాన హేతువనుట నిస్సందేహము.

శ్రీ మునగాల రాజాహారి వాగ్దాన ధనము చేరగనే దాదాపుగ భవననిర్మాణము పూర్తియగును. అనంతరము నగరవాసులు రజతోత్సవము ప్రవేశోత్సవము జరిగి ఈ గ్రంథ నిలయమున కెన్ని విధములనో సహాయపడవలసి యున్నది. నిలయమునకు గల మూలధనము భవన నిర్మాణమునకు వినియోగింప బడుటచే గ్రంథములు కొనుటకు ధనము కావలసియున్నది. ఇంక గొన్ని విరాళములు లభించినగాని నిలయ నిర్మాణము పూర్తికాదు. స్థానిక ప్రముఖులను కార్యకుశలురునగు ఇచటి స్థానికుల యభిమానముకొలది గ్రంథ నిలయము వృద్ధికిరాగలదు. పదిపండ్రెండు సంవత్సరములనుండి వెనుకబడిన ఈభవన నిర్మాణ ప్రయత్నము ఇపుడు పూర్తి చేయు పాలక వర్గమునకు కృతజ్ఞులము.

సీతారామాంజనేయ గ్రంథాలయము

ఈ నేరితో వెలకొల్పబడి సింగరేణి చెంగల ఇల్లందులోని గ్రంథ నిలయమును నేను సందర్శించి ఆనందించితిని. గ్రామ వాసుల యాదరణము వలన గ్రంథనిలయము సక్రమాభివృద్ధి నొందుచున్నది. గ్రంథనిలయమునకు మిగుల విశాలమైనదియు దృఢతరమైనదియునగు దివ్యభవనము నగర వాసులు కట్టించినారు. రమారమి ౫౦౦ లకు పయిని పుస్తకములు గలవు. ఆంధ్ర దినపత్రిక, కృష్ణా పత్రిక, గోలకొండ, భారతి, గృహలక్ష్మి అను ఆంధ్రపత్రికలును విశ్వామిత్ర హిందీ దినవారపత్రికలు ప్రీప్రస్సు పత్రిక ఈనిలయము నలంకరించుచున్నవి. చందాదారులు ఏబదిమంది గలరు. వీరి వలన నిలయమునకు మాసాదాయము రు ౨౦ లు వచ్చుచున్నవి. అత్యల్ప కాలములో గ్రామవాసులను భాషాభిమానులునగు ప్రముఖుల యాదరణముచే నింకను వృద్ధినొందుట కెన్నియో అవకాశములు గలవు.

అధ్యక్షులగు చందా రాఘవులుగారును కార్యదర్శి మొరిసెట్టి లక్ష్మీనరసింహముగారును ఉత్సాహవంతులగు యువకులు. వీరి కార్యదీక్షయు నిరుపమానము. నిలయమున క్రీడాశాఖయు గలదు. భజనలు జరుపుటకు కొన్ని అనివార్య కారణములు ప్రతిబంధనము లేర్పడినవి. స్వల్పకాలములోననే వీని వారింపబడినచో నీనిలయము నగరమునకంతటికి అభిమానపాత్రమై మహోన్నతి నొందగలదు. ఈనిలయమున గ్రంథాలయోద్యమమును గూర్చి నేనుపన్యసించి కార్యనిర్వాహక వర్గమునకు గొన్నిసూచనలొనర్చి స్వస్థానము నిర్వహింపగలిగితిని.

(స్వకీయ విలేఖరి.)

---

## కొడుమూరు

ప్రజాహితసమితి వార్షికోత్సవము

ఈ ౨౮వ దై సర్ ౧౩౪౨ ఫసలి మార్గశిర శు॥ ౫ శుక్రవారమునాడు ఖమ్మం తహశీలుగారు సా॥గారి అధ్యక్షతక్రింద వార్షికోత్సవము చేయబడుచున్నామని జనాబు తహశీలుదారుసా॥గారివద్ద దరఖాస్తు యివ్వబడినాము జనాబు అవ్వల్ సా॥గారికి పంపగలందులకు.

ఇట్లు
వేంకట రామారావు
కార్యదర్శి

---

## ప్రజాహిత సమితిసభ్యులు

కొడుమూరు

| | | |
|---|---|---|
| మ॥రా॥రా॥ | మాడపాటి హనుమంతరావు హైకోర్టువకీలుగారు | 1-0-0 |
| ,, | బూర్గుల రామకృష్ణరావుగారు బి. ఏ ఎల్. ఎల్. బి. | 1-0-0 |
| ,, | ఉన్నవ వేంకటరామయ్యగారు | 1-0-0 |
| ,, | నా. గౌరీశంకరవర్మగారు | 1-0-0 |
| ,, | రావినారాయణరెడ్డిగారు | 1-0-0 |
| ,, | యిరుగంటి సోమయ్యగారు | 1-0-0 |
| ,, | అయ్యదేవర వెంకయ్యగారు | 1-0-0 |
| ,, | సురవరము ప్రతాపరెడ్డిగారు బి. ఏ. బి. ఎల్ | 0-4-0 |
| ,, | ఊటుకూరు వెంకటేశ్వరరావుగారు | 5-0-0 |
| ,, | ఊటుకూరు లక్ష్మీనర్సింహారావుగారు | 5-0-0 |
| ,, | ఊటుకూరు లక్ష్మీనారాయణ రావుగారు | 10-0-0 |
| ,, | కొమరగిరి వెంకట రంగారావుగారు | 1-0-0 |

వీరు దేశాభిమానమును వెలిబుచ్చుచు సమితిలో సభ్యులుగా జేరి పల్లెటూరిప్రజలకు కేయూతయొసగుచున్నందులకు కెంతేయు ప్రశంసనీయులు.

ఇట్లు
వేంకట రామారావు
కార్యదర్శి

---

ఊరేగింపు

కార్తీక ఏకాదశినాడు ఉస్మానాబాదు జిల్లాలోని తెర్ అను గ్రామము అలంకారములతో నిండియుండెను. అచ్చట గోరోల కాకప్పన్ అను ఋషియొక్క గోరి యున్నది అచటనుండి సుమారు ౭ వేల భిక్షులు ఒకపల్లకిని ఊరేగింపుగ ౧౦౦ మైళ్లు నడిచిరి. విన్నజాతులవారు భజనచేయుచు మంకబోయిరి

---

## పశ్చిమ కృష్ణా జిల్లా హిందూ సేవాసంఘము

నెలలోగా తాలూకా గ్రామ సంఘముల నేర్పరచుట

నవంబరు ౧౩వ తేదినాడు డాక్టరు ఘంటసాల సీతారామశర్మగారి యింటిలో డా॥ శివలంక మల్లికార్జున రావుగారి అధ్యక్షతక్రింద పశ్చిమకృష్ణా జిల్లా హిందూ సేవాసంఘ కార్యనిర్వాహక వర్గము సమావేశమై నెలలోగా తాలూకా ఫిర్కా గ్రామ సంఘములను, తాలూకా సంఘములను యేర్పాటుచేయుటకు ఆర్గనైజర్లను నియమించెను. ౧౮ సంవత్సరములు మించిన సవర్ణులు సంవత్సరమునకు రు ౦-౪-౦ కు తక్కువ కాక చందా చెల్లించినచో సభ్యులగుదురు. హరిజనులకు చందానియమము లేదు.

---

## ప్రత్యేక దైనిక ప్లేగు నివేదిక

ఈక్రింద యివ్వబడిన సంఖ్యలు ప్లేగు ప్రారంభమైనది మొదలుకొని, నగరము, చదర్ఘాటు, సరిహద్దు గ్రామములు, సైన్యప్రదేశములు, రెసిడెన్సి పర్గణాచు క్యాంపులు— వీటిలో ఆయాతేదుల అర్ధరాత్రివరకు ప్లేగుతగిలినవారి యొక్కయు, ప్లేగువల్ల చచ్చినవారి యొక్కయు మొత్తములను తెలియజేయును.

| తేది | ప్లేగు తగిలినవారిసంఖ్య | ప్లేగువల్ల చచ్చినవారిసంఖ్య |
|---|---|---|
| ౧౧-౧౧-౧౯౩౨ | ౧౭౪ | ౧౩౧ |
| ౧౨-౧౧-౧౯౩౨ | ౧౭౭ | ౧౩౩ |
| ౧౩-౧౧-౧౯౩౨ | ౨౧౦ | ౧౪౯ |
| ౧౪-౧౧-౧౯౩౨ | ౨౧౬ | ౧౫౧ |
| ౧౫-౧౧-౧౯౩౨ | రిపోర్టు రాలేదు | |
| ౧౬-౧౧-౧౯౩౨ | ౩౨౪ | ౧౫౬ |
| ౧౭-౧౧-౧౯౩౨ | ౨౪౯ | ౧౬౧ |
| ౧౮-౧౧-౧౯౩౨ | ౨౩౫ | ౧౬౩ |

---

నెం ౫౩ రు గష్తీ

నెం ౫౩ రు గష్తీని రద్దుచేయుట కేర్పడిన కమిటీయొక్క కార్యదర్శి నవాబుగష్తీని రద్దుచేయు విషయమై హైకోర్టు జడ్జిగారగు మౌల్వీ బుల్ హసేన్ సయ్యిదుఅలీ గారి యధ్యక్షత్వమున వివేకవర్ధని రంగశాలయందు ౨౧వ తేదినాడు సభ జరుపుటకు అనుమతి నియ్యవలసినదని అర్జీపెట్టినట్లుల తెలియుచున్నది.

---

మెదకు జిల్లాలో క్రొత్త విభాగములు

మెదకులో యీక్రింది క్రొత్త విభాగములను చేయుటకు నిర్ణయించినారు

మెదకుడివిజన్—(ఏ) మెదకు, (బి) సిద్దిపేట

కల్వకూరు డివిజన్—(ఏ) కల్వకూరు, (బి) ఆందోలు.

---

## ఇండియానుండి బంగారు ఎగుమతి

౯౩ కోట్లు పోయెను

బొంబాయి, అక్టోబరు ౧౨:—

బొంబాయినుండి విదేశములకు ౧౨వ తేదిన రూ ౧౯,౨౧౩,౦౭౬ విలువగల బంగారము ఎగుమతి చేయబడెను. గడచినవారముకన్న యీవారము రూ ౧౦,౯౭౯,౫౭౬ ఎక్కువయ్యెను. ఇంగ్లాండులో బంగారుపరిమాణము తీసివేసి నప్పటినుండి యిప్పటికి రూ ౯౩౧,౭౨౦,౮౨౨ విలువగల బంగారము ఎగుమతిచేయబడెను. ఫ్రీ. ప్రె.

---

# యడ్సు వస్త్రములను ప్రతివాడును ఎందుకు అంతగా ప్రశంసించుచున్నాడు?

## కోటుగుడ్డలు

అన్నిరకముల సరకులు పలువిధములరంగులు, మాదిరీలు, చాలకాలము మన్నికచేయును. అవి చక్కగా సరిపోవును, హాయిగా నుండును. ఉతికినను రంగుపోదు. అనేకకు పూటింగులను గజము ౧కి ౧౧ అ. పైన అమ్ముచున్నారు. అయినను మేము గ ౧కి ౧౦ అణాలకే యిచ్చుచున్నాము.

## చీరెగుడ్డలు

పట్టు బట్టలవలెనే యుండిన వాయిలు కొత్తవియు కన్నులు మిరుమిట్లు గొలుపు చిత్రములు తీర్చియున్నవి. గజము ౧కి ౮ అ. పైన మొదలుకొని గలవు. ఇంకను ఇట్టి సాటిలేని వాయిలు ఆకారమునుగల్గి అనేకములైన అలంకార వస్త్రములు ఇంతకంటె తక్కువ ధరలకు ఎక్కడను దొరకగలవు.

## తువాలులు

రకరకములైన టర్కిషు టవలింగ్. గ ౧కి ౧-౫-౬ మొదలుకొని గలవు. చెనిల్లి అంచులుగల తువాలు ౧కి ౨-౭-౬ తెల్లహకబ్యాక్ టవలు డజ ౧కి ౬-౧-౬

## ఎందుకనగా

ఎందుకనగా హైదరాబాదులో దొరకు వాటిలో అవి చాలా శ్రేష్ఠమైనవి. అవి అన్నియు చాల నాగరికమైనవి. వాటికంటె కొత్త రకములు నమూనాలు లేవు.

ఎందుకనగా వాటిలో అనేక తరగతులున్నవి. చేతిగుడ్డ మొదలుకొని కోటుగుడ్డలవరకు అన్నియు ఉన్నవి; నాజూకైన వాయిలులు, కొత్తవి, పైన అద్భుతమైన చిత్రములు దిద్దినవి; ఆకర్షించు మధ్యాహ్న పూటగుడ్డలు; దివ్యమైన అంచులుగల్గి చాలా కాలముండునట్టి కప్పుకొను గుడ్డలు; అన్నిటి కంటె క్రొత్త మాదిరిలో ఛాయయు చిత్రములునుగల షర్టు గుడ్డలు, యింకను యితరమైనవియు ఉన్నవి.

ఎందుకనగా వాటి ధరలు తక్కువ మేలురకము కాని దానిని అమ్మజాలము; అంతగా వింత గొల్పునంత తక్కువధరలకు కారణమేమనగా ఆ సరకులు యంత్రశాల వద్దనుండి నేరుగా నీ వద్దకు వచ్చుచున్నవి. ఇందువలన మధ్యస్థుల లాభము పోయి నీకులాభము కలుగుచున్నది.

ఇక్కడ మీకు కివ్వబడుచు కొన్న ప్రసిద్ధమైన విలువగలవాటిలో కొన్ని యున్నవి.

( క్రింద వేసియుండు ధరలు హాలి సిక్కా )

## షర్టు గుడ్డలు

క్రొత్త రకములలో అందమైన సరకు నీకేటువంటిది కావలెనన్న అటువంటిది దొరకును. గ ౧కి ౧౫ అ. ౩ పై. నుండి ఇటువంటివెల మరియెక్కడను దొరకదు.

## కప్పుకొను గుడ్డలు

అసమానమైన రకము. స్థిరముగానుండును. గ్యారంటీగల ౫౪" వెడల్పు ౧కి ౧౧ అ. మొదలు ౬౨" వెడల్పు ౫ ౧కి ౧౩ ఆ ౯ పై ౭౦" వెడల్పు ౫ ౧కి ౧౫ అ. ౬ పైలు

# EDSU Fabrics

యడ్సు వస్త్రములు అల్లాఉద్దీన్ బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాద్.

# హరిజనోద్ధరణము
## యావద్భారత ప్రచారము

అస్పృశ్యతను నిర్మూలించుటకై భారతదేశ మంతటను ప్రచారముచేయు నుద్దేశ్యముతో ఢిల్లీలో నొక కేంద్రసంఘ మేర్పడినది. ఈ కేంద్రసంఘాధ్యక్షుడు ప్రతిరాష్ట్రమునందును ఒక అధ్యక్షుని నియమించును. ఈ రాష్ట్రీయాధ్యక్షుడు కొందరిని సభ్యులనుగా చేర్చి రాష్ట్రీయసంఘము నేర్పరచును. ప్రతిరాష్ట్రీయ సంఘమునందును మూడవవంతు హరిజనులుగా నుండవలెను. ఇప్పుడు కేంద్రసంఘాధ్యక్షులు ఘనశ్యామదాసు బిర్లాగారు. ఎ. వి. ఠక్కరుగారు కార్యదర్శిగానున్నారు.

ప్రతిరాష్ట్రమందును కొన్నిజిల్లాలు కలిపిగాని ఒక్కొక్కజిల్లాకుగాని ఇద్దరికి తక్కువగాకుండ సంచారముచేయు ప్రచారకులుండవలెను. రెండుజిల్లాల కొకటిగానైనను, కొన్ని సందర్భములలో కేవల మొకటియైనను వచ్చును. మొత్తముగా భారతదేశమంతయు అస్పృశ్యతానివారణ ప్రచారముకై [illegible] డివిజనులుగా విభజింపబడినది.

ఒక్కొక్క ఖండమందును ప్రచారకులు సంచరించుచు ప్రతిపల్లెకును పోయి అచట అస్పృశ్యుల వాస్తవస్థితులను వివరముగా తెలిసికొనవలెను. వారికి పరిశుద్ధ ఆరోగ్యము మున్నగు శౌచమార్గములను అలవరచుటకు యత్నించవలెను. వారికి పాఠశాలలలో ప్రవేశము కల్పింపవలెను. బావులలో నీళ్లు చేదుకొనుటకును రోడ్లలో నడచుటకును దేవాలయములను ప్రవేశించుటకును సవర్ణహిందువులతో సమానహక్కు వారికి ప్రసాదించునట్లు సవర్ణహిందువులను పురికొల్పవలెను. అసాధ్యమైనచో సరియైన వసతిలేనిచోట్ల అస్పృశ్యులకు ప్రత్యేకముగ బావులు త్రవ్వించుట పాఠశాలలు స్థాపించుట మొదలగు సౌకర్యములు కల్పింపవలెను. వారిచేతివృత్తులను వృద్ధిచేసి ప్రోత్సహించవలెను. వారికొరకై సహకారసంఘములను స్థాపింపవలెను.

ఇట్లు ఒక్కొక్క ఖండమందు ప్రచారము సల్పుటకు ప్రతిసంవత్సరము ౩౦౦౦ రూపాయలు ఖర్చగును. ఇందు ౨౦౦౦ రూపాయలు నిమ్నజాతులకు సహాయము చేయుటకును, ఒక వేయిరూపాయలు ప్రచారకులు వగైరా సిబ్బంది జీతభత్యములకును వినియోగింపబడును.

ఈ మొత్తములను ఆయారాష్ట్రీయ సంఘములే ధనికులవద్దనుండి చందాలు ప్రోగుచేసి సమకూర్చుకొని యుండవలెను. తక్కువపడినచో కేంద్రసంఘమువారివద్దనుండి సహాయము పొందవచ్చును. పై సంఘమునకు రాష్ట్రీయకమిటీలు జిల్లాకమిటీలు స్వసామర్థ్యముచేతనే వ్యవహరింపగల్గి యుండవలెను.

కేంద్రమండలియందు పదుగురుందురు. వారు ౩ నెలలకొకమారైనను సమావేశము కావలెను. రాష్ట్రీయమండలియొక్క కార్యదర్శి నిరంతరముగా మండలికొరకై పనిచేయవలసియున్న మొదలు నెలజీతము ఏర్పాటుచేయునప్పుడు. నిర్ణీతజీతము కేంద్రమండలివారిచే ఆమోదింపబడవలె

[illegible] బాలుర విద్యాభివృద్ధికై ఒక ప్రణాళికను సూచించినారు.

[illegible] విద్యార్థి హైస్కూలులో చదువుకొనుటకై సాలుకు [illegible] లు ఖర్చగును. కాలేజిలో చదువుకొనుటకై సాలుకు ౧౨౦ లు ఖర్చగును, కనుక హైస్కూలు చదువును కాలే నీ చదువుకొఱకు చెప్పించుటకై విద్యార్థి ౧కి [illegible] లు ఖర్చగును. ఒక్కొక్క [illegible] ఒక్కొక్క విద్యార్థిభృతికి కావలసిన మొత్తము నీయగలిగిన మొదలు చాలును. అస్పృశ్యోద్ధారణము చేయు మంచి హరిజనబాలురకొరకై చేయవచ్చును కనుక యీ పద్ధతి ఆచరణయోగ్యముగనున్నది.

కార్యదర్శియగు ఠక్కరుగారు ౮-౧౧-౩౨ నాటిరాత్రి బయలుదేరి ఉత్తరహిందూస్థానము మధ్యపరగణాలయందు పర్యటనముచేసి హరిజనుల ఉద్ధరణార్థము పర్యటన చేయుదురు. చేయదగిన యేర్పాట్లనుగూర్చి అచ్చటచ్చట ప్రముఖులతో సంభాషించెదరు.

---

కృష్ణాజిల్లాలోని గుడివాడలో ౧౩ వ తేదినాడు తాలూకాలోని అస్పృశ్యతానివారణోద్యమాభిలాషులచేత తాలూకాబోర్డు సభాభవనమునందు తాలూకామహాసభ జరిగెను. [illegible] తీర్మానించిరి. ఒక అధ్యక్షుడును, [illegible] కార్యదర్శులును, [illegible] సభ్యులుగల కార్యనిర్వాహకసంఘమొకటియు [illegible] ౧౩ వ తేదినాడే కృష్ణాజిల్లా హిందూ సేవాసంఘము [illegible] ఒకసభ సమావేశమగుచుండెను. శ్రీయుత గొర్రెపాటి వెంకటసుబ్బరామయ్యగారు నియమింపబడిరి.

---

### అస్పృశ్యతానివారణము

---

కళింగపట్టణమున ౭ వ తేదిన ఆంధ్రరాష్ట్రీయ అస్పృశ్యతానివారణ సంఘమునకు ఒకశాఖగా నియమింపదగిన ఒక అస్పృశ్యతానివారణసంఘము స్థాపింపబడెను. అందులో ఒకఅస్పృశ్యుడు సహాయకార్యదర్శి.

---

### అస్పృశ్యతానివారణము

---

కృష్ణాజిల్లాలోని చిలకలపూడిలోను, ముష్టిపాడులోను, క్రమముగా ౯ వ తేదినాడును ౧౧ వ తేదినాడును సవర్ణహిందువులు కలిసి భజనచేసి దేవుని ప్రసాద ఫలహారములను ఏకపంక్తిలో గ్రహించిరి.

---

## బాపట్లతాలూకా మహిళాసభ

---

బాపట్లతాలూకా మహిళాసభ జయప్రదముగా జరిగెను. సభవారు బాలికాపాఠశాలలు విరివిగా స్థాపింపవలయుననియు, వానిలో స్త్రీలకత్యవసరములగు లలితకళలు గృహవిద్యావిశేషము [illegible] నేర్పింపవలెననియు [illegible] వారిని ప్రార్థించు తీర్మానమును, బాలబాలికలకు పరస్పరము అనుకూలభావ మేర్పడుటకు అందరికి ఒకేపాఠశాల ఉండవలెననియు అందు స్త్రీలే విద్యనేర్పవలెననియు తెల్పు తీర్మానమును, తల్లిదండ్రులకు బాలికలకు బాల్యమునుండి విద్యచెప్పించు అలవాటు లేదందున ప్రాథమిక పాఠశాలలలో ఉచితముగను ఉన్నతపాఠశాలలలో అర్ధజీతములవల్లను విద్య చెప్పించుటకు [illegible] స్థానిక సంఘములకు [illegible] సహాయము [illegible] తీర్మానము [illegible] ఆమోదించిరి.

[illegible] తీర్మానములు ఆమోదింపబడెను. [illegible] తీర్మానము స్త్రీలకు స్థానిక [illegible] ఎన్నికల స్థానములను కోరెను. గుంటూరుజిల్లా [illegible] ప్రత్యేక నియోజకవర్గములను [illegible] నిరసించెను. [illegible] యందుచేతను [illegible] కోరెను. ౪ వ తీర్మానము వివాహేచ్ఛగల బాలవితంతువులకు వివాహముచేయవలెనని కోరెను. ౫ వ తీర్మానము ఆస్తివిషయములో స్త్రీలకు పురుషులతో సమానహక్కు ఉండవలెనని కోరెను. ౬ వ తీర్మానము అస్పృశ్యతానివారణకు స్త్రీలు ముఖ్యముగా పూనవలెనని కోరెను. ౭ వ తీర్మానము స్త్రీలెల్లరు దేశీయవస్త్రములనే ధరించవలెనని తీర్మానించెను.

---

### సింధురాష్ట్ర మహిళాసభ

---

హైదరాబాదు [illegible] ౧౯ వ తేదిన జరిగెను. స్త్రీలకు వారసత్వహక్కులను కలిగించవలెనని హిందూ [illegible] స్త్రీల [illegible] తీర్మానించెను.

---

### బొంబాయి మహిళాసభ

---

సుప్రసిద్ధ [illegible] అధ్యక్షతను బొంబాయి రాష్ట్రమహిళాసభ ౫ వ తేదినాడు జరిగెను. స్త్రీలకు ప్రత్యేక నియోజకవర్గములను నిరసించెను, హిందూ వితంతువులకు వారసత్వపు హక్కుల [illegible] ఆమోదించెను, అస్పృశ్యతను తొలగించుటకు తీర్మానములు చేయబడెను.

---

### జర్మనీ పరిస్థితులు

---

## వాన్పేపనుగారును వారిమంత్రులును రాజీనామా నిచ్చుట

---

హిండెన్బర్గుగారు రాజీనామాలను అంగీకరించుట

---

జర్మనీలో యీ సంవత్సరమున జరిగిన ఎన్నికలఫలితముగా ఇప్పుడు ఛాన్సలరగు వాన్పేపనుగారు రాజీనామానివ్వవలసివచ్చినది. జర్మనీలో అనేకపార్టీలు [illegible] కలిసికాని ప్రభుత్వము సాగుటకష్టము. [illegible] వల్ల పేపనుగారు నాజీలను [illegible] కు పిలువగా వారు నిరాకరించిరి. నాజీలకు చాలా ఎక్కువ వోట్లు వచ్చి [illegible] వారితో చేరుటకు నిరాకరించిరి. సోషలిస్టులు ప్రజాద్వేషము [illegible] పేపనుగారున్నారని సోషలిస్టులుకూడ [illegible] నిరాకరించిరి. క్రొత్త మంత్రివర్గము నేర్పాటుచేయు అధికారము ప్రెసిడెంటుగారికి [illegible] సెంటరుపార్టీవారును [illegible] నిరాకరించిరి. నేషనలుపార్టీ [illegible] ఛాన్సలరుగారికి తోడగువారులేరు. ఇందువల్ల [illegible] తన మంత్రులయొక్కయు తన యొక్కయు రాజీనామాను హిండెన్బర్గుగారికి పేపనుగారు సమర్పించిరి. హిండెన్బర్గుగారు రాజీనామాల నంగీకరించిరి.

జర్మనీ భవిష్యత్తు అంధకారమయముగ నున్నది. [illegible] గారు ఛాన్సలరగుదురని కొందరి తలంపు అయినను హిండెన్బర్గుగారి [illegible] [illegible] తెలిసినది [illegible]

R No. 1145

RegNo.M.2185

STAMP

Printer and publisher by G. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.